E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 30 -05-2025 (వారం) శుక్రవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్‌రావు మూడు రోజుల్లో భారత్‌కు రావాలని సుప్రీం ఆదేశాలు » 3లో


లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు » 4లో



టెస్ట్ క్రికెట్‌కు ఎందుకు రిటైర్మెంట్... కోహ్లీని అడిగిన హర్భజన్ కూతురు » 6లో



దీపికాకు సపోర్ట్ చేస్తు న్న తమన్నా.. అసలు విషయమిదే! » 5లో



ఆధార్ లాక్.. డేటా సేఫ్: ఇదిగో టిప్స్ » 4లో




# యుద్ధాన్ని అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారు?
## కాల్పుల విరమణ ఏకపక్షమా?



"పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయకుల ప్రాణాలు తీసినప్పుడు యుద్ధ సన్నద్ధత కోసం అఖిలపక్షాన్ని పిలిచారు. నాలుగురోజులు యుద్ధం చేశాక.. ప్రధాని మోదీ ఏకపక్షంగా కాల్పుల విరమణను ప్రకటించారు.యుద్ధాన్ని అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారు? ప్రధాని మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం , రఫేల్ విమానాలు ఎన్ని నేలకూలాయో చెప్పాలి? , యుద్ధ విరమణతో సైనికుల ఆత్మస్థైర్యం, ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారు , ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు , యుద్ధంపై ఉపన్యాసాలు కాదు.. ప్రధాని దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి , మోదీకి వీరతిలకం దిద్దితే యుద్ధంలో వెనుకడుగు వేశారు ,పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి ,జైహింద్ యాత్ర అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగం"

**ఈ కబురు, హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులతో ప్రధాని మోదీ పాకిస్తాన్‌తో యుద్ధం విరమించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని, దేశ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు.**

'అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపే స్తారా? భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా? యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని ప్రగల్భాలు పలికిన ప్రధాని మోదీ నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారు? పాకిస్తాన్‌తో యుద్ధంలో రఫేల్ విమానాలు ఎన్ని నేలకూలాయో లెక్క చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో గురువారం బాచుపల్లి వీఎన్ఆర్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకూ జైహింద్ యాత్ర కొనసాగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ హయాంలోని యుద్ధ విమానాలే పాకిస్తాన్‌తో యుద్ధంలో దేశ ఆత్మ గౌరవాన్ని కాపాడాయని, మోదీ కొనుగోలు చేసిన రఫేల్ విమానాలు మాత్రం యుద్ధంలో నేలకూలాయని ఎద్దేవా చేశారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. యుద్ధంపై ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు మోదీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

తరువాయి 2లో

# ఉత్తమ చిత్రం 'కల్కి'.. ఉత్తమ నటుడు అల్లు అర్జున్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పురస్కారాల సందడి పునఃప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన గద్దర్ సినీ పురస్కారాల్ని గురువారం హైదరాబాద్‌లో ప్రకటించారు.

ఈ కబురు,తెలుగు చలనచిత్ర పరిశ్రమలో పురస్కారాల సందడి పునఃప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన గద్దర్ సినీ పురస్కారాల్ని గురువారం హైదరాబాద్‌లో ప్రకటించారు. 2024కి గాను ఉత్తమ చిత్రంగా ప్రభాస్ కథానాయకుడిగా నటించిన 'కల్కి 2898 ఏడీ' ఎంపికైంది. 'పుష్ప 2' చిత్రానికిగానూ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌కి పురస్కారం దక్కింది. '35 - చిన్న కథ కాదు'లో నటనకుగానూ ఉత్తమ నటిగా నివేదా థామస్ ఎంపికయ్యారు. కల్కి 2898 ఏడీ, లక్కీ భాస్కర్ చిత్రాలు 4 చొప్పన పురస్కారాల్ని సొంతం చేసుకున్నాయి. చారిత్రక అంశాలతో రూపుదిద్దుకున్న 'రజాకార్' చిత్రానికి వివిధ విభాగాల్లో 3 పురస్కారాలు దక్కగా.. చిన్న చిత్రాల్లో '35 - చిన్న కథ కాదు', 'కమిటీ కుర్రోళ్లు' పలు విభాగాల్లో మెరిశాయి. ఉత్తమ ఉర్దూ చిత్రం విభాగాన్ని ఏర్పాటు చేసినా ఏదీ ఎంపిక కాలేదు. ఉత్తమ సంభాషణలు, ఉత్తమ ప్రతినాయకుడు, ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్, ఉత్తమ డబ్బింగ్ తదితర విభాగాలకు పురస్కారాల జాబితాలో చోటు కల్పించలేదు. ప్రముఖ నటి జయసుధ ఛైర్‌పర్సన్‌గా ఏర్పాటైన జ్యూరీ 65 చిత్రాలతోపాటు.. వెయ్యికిపైగా నామినేషన్లను పరిశీలించి ఈ పురస్కారాల్ని ఎంపిక చేసింది.

తరువాయి 2లో

# కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు.. డెలివరీలు జరగవు: వాయుసేన చీఫ్ అసంతృప్తి



**కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారుగానీ.. ఆయుధ డెలివరీలు మాత్రం పూర్తి చేయరని వాయుసేనాధిపతి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.**

ఈ కబురు: రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ.. డెలివరీలు మాత్రం మొదలుకావని వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు. ''చాలా సార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి.. కానీ, సిస్టమ్స్ (ఆయుధాలు) మాత్రం ఎప్పటికీ అందవు. టైమ్‌లైన్ ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకురావడంలేదు. మనం చేయలేని పనికి ఎందుకు వాగ్దానాలు చేయడం? తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటి వరకు నమూనా విమానం కూడా రాలేదు. మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే.. దానిని అందించి తీరాల్సిందే. మేకిన్ ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే.. భవిష్యత్తుకు సన్నద్ధం కాగలము. రానున్న పదేళ్లలో.. మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకొంటేనే యుద్ధాలు గెలుస్తాం'' అని పేర్కొన్నారు.

తరువాయి 2లో

# ప్రైవేటు జేబుల్లోకి రూ. 500 కోట్ల రాయితీ!




ఈ కబురు, హైదరాబాద్: దేశ వ్యాప్తంగా డీజిల్ బస్సులను తగ్గించటం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలన్న సంకల్పంతో రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర ప్రభుత్వం రాయితీ ధరలకు సరఫరా చేస్తోంది. రాయితీ ధరలకు సరఫరా చేస్తేనే రాష్ట్రాలు ఎలక్ట్రిక్ బస్సులను కొంటాయనే ఆలోచనతో కేంద్రం పీఎం ఈ–డ్రైవ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఈ రాయితీ ప్రైవేటు సంస్థల జేబుల్లోకి చేరుతుండటంతో, రాష్ట్ర ప్రభుత్వాల అదీనంలోని ఆర్టీసీలకు ప్రయోజనం చేకూరకుండా పోతోంది. తరువాయి 3లో

# ముష్కరులను ఎగదోస్తే ఉగ్ర నరసింహావతారమే



**ఉగ్రవాదుల్ని పెంచిపోషించి పొరుగుదేశాలపైకి ఉసిగొలిపితే భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రధాని మోదీ మరోసారి గట్టిగా హెచ్చరించారు.**

ఈ కబురు, అలీపుర్‌ద్వార్: ఉగ్రవాదుల్ని పెంచిపోషించి పొరుగుదేశాలపైకి ఉసిగొలిపితే భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రధాని మోదీ మరోసారి గట్టిగా హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌ద్వార్‌లో గురువారం నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. శత్రువును మోకాళ్లపై కూర్చోబెట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైందని, 'సిందూర్ ఖేలా' శక్తి ఏమిటో ఈ రాష్ట్ర మహిళలకు బాగా తెలుసని పేర్కొన్నారు. దుర్గామాత పూజలో భాగంగా పశ్చిమ బెంగాల్ మహిళలు సంప్రదాయబద్ధంగా 'సిందూర్ ఖేలా' నిర్వహిస్తారు. 'పహల్గాంలో మన సోదరీమణుల నుదుటి సిందూరాన్ని చెరిపివేసే దుస్సాహసానికి ముష్కరులు పాల్పడ్డారు. వారికి సిందూరం శక్తి ఏంటో మన సైన్యం రుచి చూపించింది.

తరువాయి 3లో

# హార్వర్డ్ ఓ వినాశకారి



అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి, ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.

ఈ కబురు,వాషింగ్టన్: అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి, ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ఆ యూనివర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థుల పేర్లు, వారి వివరాలు తమకు అందజేయాలని అధ్యక్షుడు డిమాండు చేస్తున్నారు.

తరువాయి 3లో

# పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు: భట్టి విక్రమార్క



అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

**ఈ కబురు,ఖమ్మం: అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు.**

» 2లో



# మా సైన్యం మేల్కొనేలోపే భారత్ దాడి చేసింది - పాక్ ప్రధాని

**పాకిస్థాన్‌లో కీలక సైనిక స్థావరాలపై దాడులు జరిగిన విషయాన్ని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు.**

ఈ కబురు: ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్, పీవోకేలో దాడులు చేసిన భారత సైన్యం.. అనేక ఉగ్ర, సైనిక స్థావరాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఈ దాడులు జరిగిన విషయాన్ని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకరించారు. పాక్ సైన్యం మేల్కొనేలోపే కీలక సైనిక స్థావరాలే లక్ష్యంగా బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ మెరుపు దాడులు చేసిందన్నారు. వాస్తవానికి మే 10వ తేదీ తెల్లవారుజామున భారత్‌పై దాడులు చేసేందుకు తమ సైన్యం సిద్ధమైందని, అంతలోపే భారత క్షిపణులు తమ స్థావరాలపై విరుచుకుపడ్డాయన్నారు.

» 2లో



# భారాసను.. భాజపాకు అప్పగించే కుట్ర

- నేను జైల్లో ఉన్నప్పుడు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు
- అప్పుడే బలంగా వ్యతిరేకించా
- మరి ఇప్పుడెందుకు అంత బలహీనత?
- పార్టీ బలోపేతం కోసం నేను రాసిన లేఖను లీక్ చేసిందెవరు?
- నన్ను మాటలంటున్న నాయకులు.. కేసీఆర్ నీడలో పనిచేశారే తప్ప వ్యక్తిగతంగా చేసిందేముంది?
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ఈ కబురు, హైదరాబాద్: ''తెలంగాణ వనరులను దోచుకునే ప్రయత్నం చేస్తున్న భాజపాను కట్టడి చేయకుండా.. గంపగుత్తగా భారాసను ఆ పార్టీకి అప్పగించే ప్రయత్నం జరుగుతోందని నా భావన. నేను జైలులో ఉన్నప్పుడు ఇదే ప్రతిపాదనను నా వద్దకు తీసుకొచ్చారు. ఎట్టిపరిస్థితుల్లోనూ భారాసనే తెలంగాణకు శ్రీరామరక్ష అని చెప్పా. విలీనం చేయొద్దని ఆనాడు బలంగా కేసీఆర్‌ను కోరా. ఆరు నెలలు కాదు.. ఏడాదైనా జైలులో చేసి తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని ఆనాడు జైలు నుంచి వాదన వినిపించా. మరి ఇప్పుడెందుకు అంత బలహీనత? భారాసలో భాజపాకు కూడా కోవర్టులున్నట్లేనా? భాజపా నాయకులు హాస్పిటల్స్ ప్రారంభిస్తే పోయింది ఎవరు? ఈ అంశాలన్నీ మాట్లాడించాలా మరి?'' అని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అడిగేది ఒక్కటే.. పార్టీ బలోపేతం కోసం రాసిన లేఖను లీక్ చేసింది ఎవరు? నా దగ్గరకు కేసీఆర్ దూతలుగా వచ్చినవారు చెప్పనటువంటి అంశాలు చెప్పినట్టుగా రాయించింది ఎవరు?' అని నిలదీశారు. 'నేను కేసీఆర్ లాగా చాలా తిక్కదాన్ని. పదవులు, పైసలు అవసరం లేదు. ఆత్మగౌరవం, ఆత్మాభిమానం కోరుకుంటా. వెన్నుపోటు రాజకీయాలు చేయను'' అని తెలిపారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో కవిత గురువారం మీడియాతో పలు అంశాలపై ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పరోక్షంగా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

తరువాయి. 2లో

మొదటి పేజీ తరువాయి

## కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు.. డెలివరీలు జరగవు: వాయుసేన చీఫ్ అసంతృప్తి



యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది..!
యుద్ధ రంగంలో వేగంగా మారిపోతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ సూచించారు. ''మన నౌకాదళాధిపతి చెప్పినట్లు యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది. ప్రతి రోజు సరికొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నట్లు చూస్తున్నాం. ఆపరేషన్ సిందూర్‌తో.. మనం ఎక్కడ ఉన్నాం.. భవిష్యత్తుకు ఏం కావాలనే దానిపై స్పష్టమైన అవగాహన వచ్చింది. మనం చేయాల్సింది చాలా ఉంది. ఆమ్కా ప్రాజెక్టును ప్రైవేటు సెక్టార్ కోసం కూడా క్లియర్ చేశారు. ఇది చాలా పెద్ద నిర్ణయం. మన ప్రైవేటు రంగంపై దేశానికి ఆ స్థాయిలో విశ్వాసం ఉంది. భవిష్యత్తులో భారీ మార్పులకు ఇది బాటలు పరుస్తుంది'' అని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో కూడా వాయుసేనాధిపతి తేజస్ డెలివరీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.''తయారీ సంస్థలు ఉత్పత్తి వేగం పెంచడానికి అత్యాధునిక వ్యవస్థలపై పెట్టుబడులు పెట్టాలి. వారి మానవ వనరుల నైపుణ్యాలకు మెరుగులు దిద్దాలి. తేజస్ తొలి ఎయిర్ క్రాఫ్ట్ 2001లోనే గాల్లోకి ఎగిరింది. 2016 నుంచి ఇప్పటి వరకు తొలి 40 విమానాల డెలివరీ కూడా పూర్తికాలేదు'' అని నాడు ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది.

మొదటి పేజీ తరువాయి

# యుద్ధాన్ని అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారు? కాల్పుల విరమణ ఏకపక్షమా?






ఈ కబురు, హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులతో ప్రధాని మోదీ పాకిస్తాన్‌తో యుద్ధం విరమించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని, దేశ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. 'అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేస్తారా? భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు పెడతారా? యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని ప్రగల్భాలు పలికిన ప్రధాని మోదీ నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారు? పాకిస్తాన్‌తో యుద్ధంలో రఫేల్ విమానాలు ఎన్ని నేలకూలాయో లెక్క చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో గురువారం బాచుపల్లి వీఎన్ఆర్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి కేజీఆర్ కన్వెన్షన్ వరకూ జైహింద్ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ హయాంలోని యుద్ధ విమానాలే పాకిస్తాన్‌తో యుద్ధంలో దేశ ఆత్మ గౌరవాన్ని కాపాడాయని, మోదీ కొనుగోలు చేసిన రఫేల్ విమానాలు మాత్రం యుద్ధంలో నేలకూలాయని ఎద్దేవా చేశారు. యుద్ధం చేయాలనుకున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. యుద్ధంపై ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు మోదీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

ఇందిరను స్ఫూర్తిగా తీసుకోవాలి పాకిస్తాన్‌తో యుద్ధంలో అపరకాళీ ఇందిరా గాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకుంటే బాగుండేదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధం జరిగినప్పుడు యుద్ధం ఆపాలని ఇందిరా గాం□దీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారని, కానీ ఆమె అమెరికా బెదిరింపులకు లొంగలేదన్నారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు చైనాపై యుద్ధం ప్రకటించి గట్టిగా బుద్ధి చెప్పిన ఘనత ఇందిరమ్మదన్నారు. భారత ఆర్మీ కల్నల్ సంతోష్‌ను చైనా పొట్టన పెట్టుకుంటే మోదీ కనీసం చైనాకు బుద్ధి చెప్పే ప్రయత్నం కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 1971లో భారత్-పాక్ యుద్ధ సమయంలో అమెరికా మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరా గాంధీ నిర్మొహమాటంగా చెపారని, యుద్ధంలో ఇందిరమ్మ పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి చూపారన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో పాక్‌ను రెండు ముక్కలు చేయాలని.. తాము మద్దతుగా ఉంటామని చెప్పారు. పాకిస్తాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని రేవంత్ కోరారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్‌లో కలుపుకొనేందుకు పాక్‌పై యుద్ధం చేయాలని, రాజకీయాలకు అతీతంగా అండగా ఉంటామని చెప్పామన్నారు. భారత్‌పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని, ఉగ్రవాదులను తుదముట్టించే వరకూ సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు.

రాహుల్ గాంధీపై విమర్శలా?
అమెరికాకు తలొగ్గి యుద్ధం విరమించిన బీజేపీ.. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీపై విమర్శలు చేయడం విడ్డురంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. భారత్ 1967లో చైనాను, 1971లో పాకిస్తాన్‌ను ఓడించినందుకు కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారా ఎద్దేవాచేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది, గాంధీ కుటుంబానిదన్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్తాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలన్నారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశమని, మీ సొంత వ్యవహారం కాదని ధ్వజమెత్తారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారన్నారు. భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని బీజేపీ దెబ్బతీస్తే.. వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కాంగ్రెస్ జైహింద్ యాత్ర చేపట్టిందని చెప్పారు. రాహుల్ గాంధీని దేశానికి ప్రధానిగా చూసే వరకు మనం విశ్రమించొద్దని పార్టీ కార్యకర్తలకు రేవంత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మా సైన్యం మేల్కొనేలోపే భారత్ దాడి చేసింది పాక్ ప్రధాని



''భారత్ దాడులను దీటుగా తిప్పికొట్టాలని మే 9వ తేదీ రాత్రి మేం నిర్ణయించుకున్నాం. 10వ తేదీ తెల్లవారుజామున ప్రార్థనలు ముగిసిన వెంటనే.. 4.30 గంటలకు దాడులు చేసేందుకు మా సైన్యం సిద్ధమైంది. కానీ, మా ప్రణాళిక అమలుకు కొన్ని గంటల ముందే బ్రహ్మోస్ క్షిపణులతో భారత్ విరుచుకుపడింది. రావల్పిండి ఎయిర్‌పోర్టు సహా అనేక కీలకప్రాంతాలే లక్ష్యంగా దాడులు చేసింది'' అని ప్రధాని షరీఫ్ పేర్కొన్నారు. అజర్‌బైజాన్ పర్యటనలో భాగంగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. దాడుల ప్రణాళిక గురించి ఆర్మీ చీఫ్ మునీర్ తనకు ముందస్తుగానే తెలియజేశారని అన్నారు.

భారత దూకుడుతత్వం ఘర్షణను మరింత పెంచిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. భారత్ దాడి చేసినప్పుడు దేశాన్ని రక్షించుకోవడం తప్పితే తమకు మరో మార్గం లేదన్నారు. కాల్పుల విరమణకు ఆర్మీ చీఫ్ మునీర్ సలహా ఇచ్చారని, ఈ ఘర్షణ మరింత ముదరకూడదనే ఉద్దేశంతో తాను కూడా అందుకు అంగీకరించానని చెప్పారు. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్ ఉన్న రావల్పిండిలోని నూర్‌ఖాన్, చక్వాల్‌లోని మురీద్, జాంగ్ జిల్లా షోర్కోట్‌లో ఉన్న రఫీకి వైమానిక స్థావరాలతోపాటు ఇతర ప్రావిన్సుల్లో భారత్ దాడులు చేసింది. ఇదిలాఉంటే.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు ప్రపంచ దేశాల నుంచి మద్దతు కరవైంది. కేవలం తుర్కియే, చైనా, అజర్‌బైజాన్, ఇరాన్‌లు మాత్రమే మద్దతుగా నిలిచాయి. దీంతో విదేశీ బాటపట్టిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. ఆయా దేశాల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలే ఇరాన్ సుప్రీం లీడర్‌తోనూ భేటీ అయ్యారు. ఇక్కడ కూడా భారత్‌పై విషప్రచారాన్ని పాక్ మానకపోవడం గమనార్హం.

మొదటి పేజీ తరువాయి

# భారాసను.. భాజపాకు అప్పగించే కుట్ర



కేసీఆర్‌కు నోటీసులిస్తే కార్యాచరణ ఏదీ..?
''ప్రాణాలొడ్డి తెలంగాణను సాధించి, అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిస్తే.. భారాస ఏం కార్యాచరణ తీసుకుంది? రాష్ట్రస్థాయిలో నిరసన తెలపొద్దా? కేవలం 'ఎక్స్'లో సందేశాలు పెట్టి చేతులు దులుపుకొంటే బాగుంటుందా? క్షేత్రస్థాయిలో ఉద్యమాలు ఎందుకు చేయలేకపోతున్నాం? అదే మరో నాయకుడికి నోటీసులొస్తే విపరీతంగా స్పందించారు. నేను పార్టీ వ్యతిరేక కార్యాచరణ చేస్తున్నట్లు కొంతమంది పెయిడ్ సోషల్ మీడియా కార్యకర్తలతో ఇంటి ఆడబిడ్డ మీద ఎటుపడితే అటు మాట్లాడిస్తే అది మర్యాదనా? భారాస రజతోత్సవ సంబురాలు అమెరికాలో ఎందుకు? ఇక్కడ ఎందుకు చేయడం లేదు?

ఆ రోజే రాజీనామా చేస్తానన్నా..
దిల్లీ లిక్కర్ పాలసీ వ్యవహారంలో నా మీద ఆరోపణలు వచ్చిన రోజే.. కేసీఆర్ వద్దకు వెళ్లి.. ఎమ్మెల్సీ పదవికి, పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పా. 'నన్ను ఎదుర్కొనే దమ్ము లేక.. నీ మీద కుట్రపూరితంగా కేసు పెడుతున్నారు.. రాజీనామా చేయాల్సిన అవసరం లేదు' అని కేసీఆర్ వారించారు. నన్ను జైలుకు తీసుకెళ్లే సందర్భంలోనూ.. రాజీనామా చేయమంటారా? అని మరోసారి అడిగినా అవసరం లేదన్నారు. పార్టీలో కొందరు కుట్రపూరితంగా ఎంపీగా ఓడిస్తే.. మళ్లీ నాకు నిజామాబాద్ పార్లమెంటు ఇన్‌ఛార్జిగా ఇవ్వాలని కేసీఆర్‌ను కోరా. అప్పుడు ఆయన స్పందిస్తూ.. 'ఎమ్మెల్యేలు నీకు పనిచేయలేదని నాకు లేట్‌గా తెలిసింది.. కాబట్టి నీకు అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉంటే.. సరిగ్గా పనిచేయగలుగుతావు' అని చెప్పి.. పాలసీ నిర్ణయం తీసుకొని ఎమ్మెల్సీ ఇచ్చారు తప్ప.. నేను ఏనాడూ పదవుల కోసం పని చేయలేదు.

ఆడబిడ్డపై ప్రతాపమా?
తెలంగాణ ఉద్యమ సమయంలో నేను కడుపులో బిడ్డను పెట్టుకొని.. సైనికురాలిలాగా పనిచేశా. వ్యక్తిగతంగా అనేక కార్యక్రమాలు చేశా. కానీ, ఇప్పుడు నన్ను రకరకాల మాటలంటున్న నాయకులు.. కేసీఆర్ నీడలో పనిచేశారే తప్ప.. వ్యక్తిగతంగా వారు చేసిన కార్యక్రమం ఏముంది? నాపై మీ పెయిడ్ ఆర్టిస్టులతో ప్రతాపం చూపిస్తే.. నేను అసలే మంచిదాన్నికాదు. మాట్లాడడం మొదలుపెడితే బాగుండదు. ఏమన్నా అంటే నువ్వు లేఖ ఎందుకు రాశావ్? అంటున్నారు. కేసీఆర్‌కు వందల లేఖలు రాశా. మా నాన్నకు నేను రాసుకుంటా.. మీకేం నొప్పి? సాధారణంగా లేఖను చదివిన తర్వాత కేసీఆర్ చించుతారు. కానీ, ఈ సారి నా కర్మ బాగోలేదో.. ఇంకెవరి కర్మ బాగోలేదో కానీ.. ఆయన చించకుండా అలా పెట్టారు. నేను పార్టీ అధ్యక్షుడికి రాయలేదు. మా నాన్నకే రాశా. లేఖలో ఏమైనా ఒక్క అంశమైనా తప్పుందా? దేశం వెలుపల మీడియా సెల్‌లు పెట్టుకొని.. అక్కడ్నించి దొంగదెబ్బ తీస్తామనే తెలివితేటలను బయటి వాళ్ల మీద ప్రయోగించండి.

కేసీఆర్‌ను మోసేంత పెద్దోళ్లు అయ్యారా?
కాంగ్రెస్ నాయకులతో కొందరు.. భాజపా నేతలతో కొందరు కలిసి ఉంటున్నారు. నాకు నీతులు చెప్పిన నాయకులు పెంచి పోషించిన పెట్టుబడిదారులు.. పార్టీకి పార్లమెంటు సభ్యులు అవసరమైనప్పుడు ఎక్కడికి పోయారు? నాయకుడిని కూడా మేమే మోస్తున్నామని కార్టూన్లు వేయించుకొని ప్రచారం చేసుకుంటారా? కేసీఆర్‌ను మోసేంత పెద్దోళ్లు అయిపోయారా? నాపై గత కొంతకాలంగా దుష్ప్రచారం చేస్తున్నా.. పార్టీ స్పందించలేదు. అదే మరో సీనియర్ నేతపై ఇలాంటి ప్రచారమే జరిగితే స్పందించారు. నాపై జరుగుతున్న దుష్ప్రచారంపై పార్టీ స్పందిస్తుందని ఆశిస్తున్నా. ఏదైనా విషయముంటే.. నేరుగా మాట్లాడాలి. మీడియాలోనే మాట్లాడుతామంటే.. నేను కూడా మీడియాలోనే మాట్లాడతా. నన్ను పార్టీ నుంచి బయటకు ఎవరు పంపుతారు? అంత సీన్ లేదు'' అని కవిత వ్యాఖ్యానించారు.

కేసీఆర్ తప్ప మరెవరి నాయకత్వంలో పనిచేయను

''కాంగ్రెస్ మునిగే పడవ. ఆ పార్టీ గట్టిగా ఉంటే కేంద్రంలో భాజపా ఇన్నిసార్లు గెలిచేదే కాదు. అటువంటి వాళ్లతో నేను రాయబారాలు నడిపేది లేదు. నా పార్టీ భారాస. నా నాయకుడు కేసీఆర్ మాత్రమే. ఆయన తప్ప మరే నాయకుడి దగ్గర పని చేయను. కొత్త పార్టీ ఎందుకు? ఉన్న పార్టీని బాగా కాపాడుకుంటే చాలు. నా మీద కుట్ర చేస్తే అత్యధికంగా రాజకీయ లాభం ఎవరికి జరుగుతుందో.. నాకు నీతి వ్యాక్యాలు చెప్పే వారు ఆలోచించుకోవాలి. నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారు. దాన్ని అడ్డుకోవాలని అడుగుతున్నా'' అని కవిత పేర్కొన్నారు.'

మొదటి పేజీ తరువాయి

## పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు: భట్టి విక్రమార్క



**అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.**

ఈ కబురు,ఖమ్మం: అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు.

''రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం'' అని భట్టి విక్రమార్క తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఉత్తమ చిత్రం 'కల్కి'.. ఉత్తమ నటుడు అల్లు అర్జున్



వెయ్యికి పైగా నామినేషన్ల పరిశీలన..
ప్రముఖ నటి జయసుధ ఛైర్‌పర్సన్‌గా ఏర్పాటైన జ్యూరీ 65 చిత్రాలతోపాటు.. వెయ్యికిపైగా నామినేషన్లను పరిశీలించి ఈ పురస్కారాల్ని ఎంపిక చేసింది. హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ (టీఎఫ్‌డీసీ) కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంస్థ ఛైర్మన్ దిల్‌రాజుతో కలిసి జ్యూరీ ఛైర్‌పర్సన్ జయసుధ పురస్కారాల్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ ''సినీ పరిశ్రమకు పురస్కారాలే ప్రోత్సాహం. 14 ఏళ్ల తర్వాత ఈ పురస్కారాలు ఏర్పాటు చేయడం సంతోషం. ఎంపిక విషయంలో ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చింది. ఎలాంటి జోక్యం గానీ, ఒత్తిళ్లు గానీ మాపై లేవు. జ్యూరీ సభ్యులం కూడా పెద్దగా వాదోపవాదాలు లేకుండా, చిన్నపాటి చర్చలతోనే పురస్కారాలపై ఓ నిర్ణయానికొచ్చాం. చాలా చిన్న సినిమాలు, కొత్త దర్శకులు వెలుగులోకి వచ్చారు.
కొత్తతరం ఇంత మంచి సినిమాలు తీయడం, గొప్ప ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయం. ఉత్తమ చిత్రాల్లో, అత్యుత్తమమైన వాటికే పురస్కారాలు ఇచ్చాం'' అన్నారు. టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు మాట్లాడుతూ ''జ్యూరీ ఏర్పాటు కాగానే మనస్సాక్షిగా సినిమాలు చూసి, పురస్కారాల్ని ఎంపిక చేయాలని కోరా. అందుకు తగ్గట్టే ఎవరి ప్రభావం, జోక్యం లేకుండా జ్యూరీ ఎంపిక ప్రక్రియ పూర్తిచేసింది. బుధవారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పురస్కారాల జాబితాను అందజేశాం'' అని తెలిపారు. 2014 నుంచి 2023 వరకూ విడుదలైన వాటిలో ఉత్తమ చిత్రాల్ని ఎంపిక చేసి, ఒకట్రెండు రోజుల్లోనే పురస్కారాల్ని ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పురస్కారాల ఎంపిక కోసం నటుడు మురళీమోహన్ నేతృత్వంలో మరో జ్యూరీని ఏర్పాటు చేశారు. జూన్ 14న హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో పురస్కారాల్ని ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో జ్యూరీ సభ్యులతోపాటు, ఎఫ్‌డీసీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీ హిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసింది. అవార్డుల ఎంపిక వివరాల జాబితాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అందజేసింది.

సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టిలకు పురస్కారాల నివేదికను అందజేస్తున్న దిల్‌రాజు, జయసుధ, అవార్డుల జ్యూరీ సభ్యులు

విజేతల వివరాలు..
ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ
ఉత్తమ ద్వితీయ చిత్రం: పొట్టేల్
ఉత్తమ తృతీయ చిత్రం: లక్కీ భాస్కర్
జాతీయ సమైక్యత, మతసామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతికి ఉద్దేశించిన ఉత్తమ చిత్రం: కమిటీ కుర్రోళ్లు
ఉత్తమ బాలల చిత్రం: 35 చిన్న కథ కాదు
ఉత్తమ చారిత్రక చిత్రం: రజాకార్
ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు: యదువంశీ (కమిటీ కుర్రోళ్లు)
ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం: ఆయ్
ఉత్తమ దర్శకుడు: నాగ్‌అశ్విన్ (కల్కి 2898 ఏడీ)
ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప 2)
ఉత్తమ నటి: నివేదాథామస్(35చిన్న కథ కాదు)
ఉత్తమ సహాయ నటుడు: ఎస్.జె.సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి: శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)
ఉత్తమ సంగీత దర్శకుడు: భీమ్స్ సిసిరోలియో (రజాకార్)
ఉత్తమ నేపథ్య గాయకుడ...



# ప్రైవేటు జేబుల్లోకి రూ. 500 కోట్ల రాయితీ!

ఈ కబురు, హైదరాబాద్: దేశ వ్యాప్తంగా డీజిల్ బస్సులను తగ్గించటం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలన్న సంకల్పంతో రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర ప్రభుత్వం రాయితీ ధరలకు సరఫరా చేస్తోంది. రాయితీ ధరలకు సరఫరా చేస్తేనే రాష్ట్రాలు ఎలక్ట్రిక్ బస్సులను కొంటాయనే ఆలోచనతో కేంద్రం పీఎం ఈ-డ్రైవ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఈ రాయితీ ప్రైవేటు సంస్థల జేబుల్లోకి చేరుతుండటంతో, రాష్ట్ర ప్రభుత్వాల అదీనంలోని ఆర్టీసీలకు ప్రయోజనం చేకూరకుండా పోతోంది. ప్రైవేటు కాంట్రాక్టు సంస్థకే బస్సులు పీఎం ఎలక్ట్రిక్ డ్రైవ్ రివల్యూషన్ ఇన్ వెహికిల్ ఎన్‌హెన్స్‌మెంట్ (పీఎం ఈ డ్రైవ్) పథకం కింద తెలంగాణ ఆర్టీసీకి కేంద్రం తాజాగా 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసింది. అయితే ఈ బస్సులను టెండర్ ద్వారా ప్రైవేటు సంస్థకు కేటాయిస్తోంది. దీంతో ఆ సంస్థే బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు) నిర్వహించాల్సి ఉంది. ఇందుకు గాను టెండర్‌లో కోట్ చేసిన ధర ప్రకారం ఆర్టీసీ ప్రతి కి.మీ.కు నిర్ధారిత మొత్తం(రూ.50-రూ.60 మధ్య) చెల్లించాల్సి ఉంటుంది.

కాగా కాంట్రాక్టు సంస్థకు కేంద్ర ప్రభుత్వం రూ.500 కోట్ల మొత్తం రాయితీ కల్పించింది. అంటే ఆయా బస్సుల ఖరీదులో ఆ మేరకు సంస్థకు ఆదా అవుతుందన్న మాట. ఈ నేపథ్యంలో బస్సులు తామే కొంటామని, అదే రాయితీని ఆర్టీసీలకు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరితే కేంద్రం ససేమిరా అంటోంది. గతంలో మోదీ ప్రభుత్వం అమలు చేసిన 'ఫేమ్'(ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్) పథకంలో కూడా రాయితీని ప్రైవేటు సంస్థలకే కట్టబెట్టడం గమనార్హం. ఒక్కో బస్సుకు సగటున రూ.25 లక్షల సబ్సిడీ ఆర్టీసీకి సరఫరా చేసే బస్సుల్లో వెయ్యి వరకు 12 మీటర్ల పొడవు ఉండే బస్సులు, మరో వెయ్యి 9 మీటర్ల బస్సులు ఉన్నాయి. వీటిల్లో 100 మాత్రమే ఏసీ బస్సులు కాగా, మిగతావి నాన్ ఏసీ బస్సులు. ఇవన్నీ హైదరాబాద్ నగరంలో తిరుగుతాయి. ఒక్కో బస్సుకు సగటున రూ.25 లక్షల సబ్సిడీని కేంద్రం ప్రకటించింది. ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు కొనాలంటే రూ.కోటిన్నర వరకు ఖర్చవుతోంది. అంత మొత్తం భరించటం ఆర్టీసీ, రాష్ట్ర ప్రభుత్వాలకు భారంగా ఉంటోంది. దీంతో రాయితీ మొత్తాన్ని నేరుగా ఆర్టీసీకి ప్రకటిస్తే సొంతంగా కొనే వెసులుబాటు ఉంటుందని, అప్పుడు బస్సులు కూడా ఆర్టీసీ సొంతమవుతాయన్నది రాష్ట్రఅందరూ ప్రైవేటు డ్రైవర్లే..అద్దె ప్రాతిపదికన ఆర్టీసీలో బస్సులు నిర్వహించే కాంట్రాక్టు సంస్థ, వాటికి డ్రైవర్లను కూడా తానే ఏర్పాటు చేస్తుంది. ఇప్పుడు మంజూరు చేసిన బస్సులు వచ్చే జనవరి నుంచి రెండేళ్ల కాలంలో విడతల వారీగా ఆర్టీసీకి సమకూరుతాయి. ఆ బస్సులు రావటంతోనే, అంతే సంఖ్యలో నగరంలోని డీజిల్ బస్సులను ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. 2 వేల బస్సులకు దాదాపు 5 వేల మంది డ్రైవర్లు ఉంటారు. భవిష్యత్తులో ఈ అద్దె ఎలక్ట్రిక్ బస్సులన్నిటికీ ప్రైవేటు డ్రైవర్లే ఉండనున్నందున అంత మేర ఆర్టీసీకి సొంత డ్రైవర్ల అవసరం ఉండదు. ఫలితంగా అన్ని డ్రైవర్ పోస్టులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని, ఆ బస్సులకు ఆర్టీసీ డ్రైవర్లు ఉండేలా నిబంధన మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను కూడా కేంద్రం తోసిపుచ్చినట్టు తెలిసింది.

ఆ రాయితీతో వెయ్యి డీజిల్ బస్సుల రిట్రోఫిట్‌కు చాన్స్

ప్రస్తుతం వినియోగంలో ఉన్న డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా రిట్రోఫిట్ చేసే పరిజ్ఞానం అందుబాటులో ఉంది. ఆ ప్రయోగాన్ని ఆర్టీసీ విజయవంతంగా అమలు చేస్తోంది. ఒక్కో పాత బస్సును కన్వర్ట్ చేసేందుకు రూ.50 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇప్పుడు కొత్త ఎలక్ట్రిక్ బస్సులకు కేంద్రం ఇచ్చే సబ్సిడీ మొత్తాన్ని గనుక రాష్ట్రానికి కేటాయిస్తే ఏకంగా 1,000 బస్సులను కన్వర్ట్ చేసే వెసులుబాటు ఉంటుంది. ఈ మేరకు ఆర్టీసీ సమర్పించిన ఈ ప్రతిపాదన కూడా కేంద్రం వద్ద పెండింగులోనే ఉంది.




# వీడియో కాన్ఫరెన్స్‌లు పనిలేక కాదు..!

ఈ కబురు, హైదరాబాద్: దేశ వ్యాప్తంగా డీజిల్ బస్సులను తగ్గించటం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలన్న సంకల్పంతో రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర ప్రభుత్వం రాయితీ ధరలకు సరఫరా చేస్తోంది. రాయితీ ధరలకు సరఫరా చేస్తేనే రాష్ట్రాలు ఎలక్ట్రిక్ బస్సులను కొంటాయనే ఆలోచనతో కేంద్రం పీఎం ఈ-డ్రైవ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఈ రాయితీ ప్రైవేటు సంస్థల జేబుల్లోకి చేరుతుండటంతో, రాష్ట్ర ప్రభుత్వాల అదీనంలోని ఆర్టీసీలకు ప్రయోజనం చేకూరకుండా పోతోంది. ప్రైవేటు కాంట్రాక్టు సంస్థకే బస్సులు పీఎం ఎలక్ట్రిక్ డ్రైవ్ రివల్యూషన్ ఇన్ వెహికిల్ ఎన్‌హెన్స్‌మెంట్ (పీఎం ఈ డ్రైవ్) పథకం కింద తెలంగాణ ఆర్టీసీకి కేంద్రం తాజాగా 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసింది. అయితే ఈ బస్సులను టెండర్ ద్వారా ప్రైవేటు సంస్థకు కేటాయిస్తోంది. దీంతో ఆ సంస్థే బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీలో అద్దె ప్రాతిపదికన (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు) నిర్వహించాల్సి ఉంది. ఇందుకు గాను టెండర్‌లో కోట్ చేసిన ధర ప్రకారం ఆర్టీసీ ప్రతి కి.మీ.కు నిర్ధారిత మొత్తం(రూ.50-రూ.60 మధ్య) చెల్లించాల్సి ఉంటుంది.

కాగా కాంట్రాక్టు సంస్థకు కేంద్ర ప్రభుత్వం రూ.500 కోట్ల మొత్తం రాయితీ కల్పించింది. అంటే ఆయా బస్సుల ఖరీదులో ఆ మేరకు సంస్థకు ఆదా అవుతుందన్న మాట. ఈ నేపథ్యంలో బస్సులు తామే కొంటామని, అదే రాయితీని ఆర్టీసీలకు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరితే కేంద్రం ససేమిరా అంటోంది. గతంలో మోదీ ప్రభుత్వం అమలు చేసిన 'ఫేమ్'(ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్) పథకంలో కూడా రాయితీని ప్రైవేటు సంస్థలకే కట్టబెట్టడం గమనార్హం. ఒక్కో బస్సుకు సగటున రూ.25 లక్షల సబ్సిడీ ఆర్టీసీకి సరఫరా చేసే బస్సుల్లో వెయ్యి వరకు 12 మీటర్ల పొడవు ఉండే బస్సులు, మరో వెయ్యి 9 మీటర్ల బస్సులు ఉన్నాయి. వీటిల్లో 100 మాత్రమే ఏసీ బస్సులు కాగా, మిగతావి నాన్ ఏసీ బస్సులు. ఇవన్నీ హైదరాబాద్ నగరంలో తిరుగుతాయి. ఒక్కో బస్సుకు సగటున రూ.25 లక్షల సబ్సిడీని కేంద్రం ప్రకటించింది. ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు కొనాలంటే రూ. కోటిన్నర వరకు ఖర్చవుతోంది. అంత మొత్తం భరించటం ఆర్టీసీ, రాష్ట్ర ప్రభుత్వాలకు భారంగా ఉంటోంది. దీంతో రాయితీ మొత్తాన్ని నేరుగా ఆర్టీసీకి ప్రకటిస్తే సొంతంగా కొనే వెసులుబాటు ఉంటుందని, అప్పుడు బస్సులు కూడా ఆర్టీసీ సొంతమవుతాయన్నది రాష్ట్రఅందరూ ప్రైవేటు డ్రైవర్లే..అద్దె ప్రాతిపదికన ఆర్టీసీలో బస్సులు నిర్వహించే కాంట్రాక్టు సంస్థ, వాటికి డ్రైవర్లను కూడా తానే ఏర్పాటు చేస్తుంది. ఇప్పుడు మంజూరు చేసిన బస్సులు వచ్చే జనవరి నుంచి రెండేళ్ల కాలంలో విడతల వారీగా ఆర్టీసీకి సమకూరుతాయి. ఆ బస్సులు రావటంతోనే, అంతే సంఖ్యలో నగరంలోని డీజిల్ బస్సులను ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. 2 వేల బస్సులకు దాదాపు 5 వేల మంది డ్రైవర్లు ఉంటారు.

భవిష్యత్తులో ఈ అద్దె ఎలక్ట్రిక్ బస్సులన్నిటికీ ప్రైవేటు డ్రైవర్లే ఉండనున్నందున అంత మేర ఆర్టీసీకి సొంత డ్రైవర్ల అవసరం ఉండదు. ఫలితంగా అన్ని డ్రైవర్ పోస్టులు కోల్పోవాల్సి వస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని, ఆ బస్సులకు ఆర్టీసీ డ్రైవర్లు ఉండేలా నిబంధన మార్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనను కూడా కేంద్రం తోసిపుచ్చినట్టు తెలిసింది.

ఆ రాయితీతో వెయ్యి డీజిల్ బస్సుల రిట్రోఫిట్‌కు చాన్స్ ప్రస్తుతం వినియోగంలో ఉన్న డీజిల్ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా రిట్రోఫిట్ చేసే పరిజ్ఞానం అందుబాటులో ఉంది. ఆ ప్రయోగాన్ని ఆర్టీసీ విజయవంతంగా అమలు చేస్తోంది. ఒక్కో పాత బస్సును కన్వర్ట్ చేసేందుకు రూ.50 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇప్పుడు కొత్త ఎలక్ట్రిక్ బస్సులకు కేంద్రం ఇచ్చే సబ్సిడీ మొత్తాన్ని గనుక రాష్ట్రానికి కేటాయిస్తే ఏకంగా 1,000 బస్సులను కన్వర్ట్ చేసే వెసులుబాటు ఉంటుంది. ఈ మేరకు ఆర్టీసీ సమర్పించిన ఈ ప్రతిపాదన కూడా కేంద్రం వద్ద పెండింగులోనే ఉంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్‌రావు మూడు రోజుల్లో భారత్‌కు రావాలని సుప్రీం ఆదేశాలు



**ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.**

**ఈ కబురు,హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావు పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మూడు రోజుల్లో స్వదేశానికి రావాలని.. విచారణకు పూర్తిగా సహకరించాలని ఆదేశించింది. ఈమేరకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనం స్పష్టం చేసింది. ఇప్పటికిప్పుడు కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించింది. ముందస్తు బెయిల్ అంశంపై తదుపరి విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంది.**

# కవిత ఏం మాట్లాడిందో తెలీదు: సబిత

**ఈ కబురు, హైదరాబాద్: కవిత ఏం మాట్లాడిందో తనకు తెలీదని.. ఆమె వ్యాఖ్యలపై పార్టీ స్పందిస్తుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విద్యను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. గత పదేళ్లలో విద్యకు కేసీఆర్ ఏం చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వ్యతిరేకించడం లేదు. విధాన పరమైన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నాం. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రూ.80 కోట్లని ఒకసారి.. మరోసారి 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అన్నారు. ఇప్పుడేమో రూ. 200 కోట్లకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంటున్నారు. ఇలా ఎందుకు అంచనాలు పెంచుతున్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పండి'' అంటూ సబితా ప్రశ్నించారు.

ఏడాది కాలంగా విద్యలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు?. ఎన్ని నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రణాళిక ఏంటో ప్రభుత్వం స్పష్టం చేయాలి. పెండింగ్ 8 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి. భవనాలు మాత్రమే కడితే సరిపోదు. సిలబస్‌లో ఏం మార్పు తెస్తున్నారు. ఆ స్కూళ్లలో ఎవరికి అడ్మిషన్స్ ఇస్తారు. సైనిక్, నవోదయ, మోడల్, మన ఊరుమన బడి, మండల స్థాయి స్కూళ్లను ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పాలి.

..మా హయంలో ఉద్యోగాలే ఇవ్వలేదనీ రేవంత్ మాట్లాడుతున్నాడు. ఏడాదికి మీరు ఇస్తామన్న ఉద్యోగాలు ఇచ్చారా?. కుల వృత్తులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే బర్లు, గొర్లు పంచారు. రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు.'' అంటూ సబితా మండిపడ్డారు.



# కొవిడ్ మళ్లీ పెరగడానికి కారణమేంటీ? ఆందోళన అవసరమా?!



**అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి, ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.**

**ఈ కబురు,వాషింగ్టన్: అమెరికాలోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి, ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే ఆ యూనివర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థుల పేర్లు, వారి వివరాలు తమకు అందజేయాలని అధ్యక్షుడు డిమాండు చేస్తున్నారు. లేదంటే గ్రాంట్లను, రుణాలను అడ్డుకుంటానని స్పష్టం చేశారు. తాజాగా ఈ వ్యవహారంపై మరోసారి స్పందించిన ట్రంప్.. యూనివర్సిటీపై మండిపడ్డారు. అమెరికాకు హార్వర్డ్ ఓ వినాశకారిగా మారుతోందని దుయ్యబట్టారు. అక్కడ చదువుతున్న కొందరు విద్యార్థులు సమస్యల సృష్టికర్తలని విమర్శించారు. 'హార్వర్డ్ మన దేశాన్ని తీవ్రంగా అవమానిస్తోంది. 5 బిలియన్ డాలర్లకు పైగా నిధులు తీసుకుంటున్న ఆ విద్యా సంస్థలో జాతి వ్యతిరేక ధోరణి పెరుగుతోంది. దేశంలో మరికొన్ని కళాశాలలూ ఇలాగే తయారవుతున్నాయి. దాన్ని బయటపెడితే పోరాటం చేస్తామంటున్నారు. వారు పోరాడిన ప్రతిసారీ 250 మిలియన్ డాలర్ల చొప్పున కోల్పోక తప్పదు' అని ట్రంప్ హెచ్చరించారు. 'హార్వర్డ్‌లో దాదాపు 31శాతం మంది విదేశీ విద్యార్థులున్నారు. వారి లెక్క చెప్పమంటే యూనివర్సిటీ స్పందించట్లేదు. ఆ విద్యార్థులు ఎక్కడి నుంచి వచ్చారు.. వారు సమస్యాత్మకమా.. అనేది మేం తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రవాద భావజాలం ఉన్న ప్రాంతాల నుంచీ ఈ వర్సిటీకి విద్యార్థులు వస్తున్నారు. వారు మన దేశంలో సమస్యలు సృష్టిస్తామంటే మేం చూస్తూ ఊరుకోం. అలాంటి దేశాలు మనకు ఆర్థికంగా ఏ మాత్రం సాయం చేయవు. హార్వర్డ్‌లో పెట్టుబడులు పెట్టవు. మరి అలాంటప్పుడు 31శాతం మంది విదేశీ విద్యార్థులు ఎందుకు? ఈ పరిమితిని 15శాతానికి తగ్గించాలని భావిస్తున్నా' అని ట్రంప్ స్పష్టం చేశారు.**

# ముష్కరులను ఎగదోస్తే ఉగ్ర నరసింహావతారమే

మొదటి పేజి తరువాయి



ఈ కబురు, అలీపుర్‌ద్వార్: ఉగ్రవాదుల్ని పెంచి పోషించి పొరుగుదేశాలపైకి ఉసిగొలిపితే భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని ప్రధాని మోదీ మరోసారి గట్టిగా హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌ద్వార్‌లో గురువారం నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. శత్రువును మోకాళ్లపై కూర్చోబెట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరపున ప్రకటిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైందని, 'సిందూర్ ఖేలా' శక్తి ఏమిటో ఈ రాష్ట్ర మహిళలకు బాగా తెలుసని పేర్కొన్నారు. దుర్గామాత పూజలో భాగంగా పశ్చిమబెంగాల్ మహిళలు సంప్రదాయబద్ధంగా 'సిందూర్ ఖేలా' నిర్వహిస్తారు. 'పహల్గాంలో మన సోదరీమణుల నుదుటి సిందూరాన్ని చెరిపివేసే దుస్సాహసానికి ముష్కరులు పాల్పడ్డారు. వారికి సిందూరం శక్తి ఏంటో మన సైన్యం రుచి చూపించింది. మనం వారి భూభాగంలోకి ప్రవేశించి మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ గుర్తుంచుకోవాల'ంటూ... మెరుపు దాడులు (2016), బాలాకోట్ వైమానిక దాడులు(2019), ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను మోదీ పరోక్షంగా ప్రస్తావించారు. ఉగ్రవాదం, ప్రజల ప్రాణాలు తీయడంలో పాకిస్థాన్ ఆర్మీ బాగా ఆరితేరిందన్నారు.

బెంగాల్‌లో 'నిర్మమ్' సర్కార్'

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందన్నారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కొనసాగిన నిరసనల సమయంలో ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమ్' (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో అధికార పార్టీ వ్యక్తులు కొందరి ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే పోలీసులు అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా? ఇక్కడి సర్కారుపై ప్రజలకు విశ్వాసం లేదు. దీనిని మార్చివేయాలని, సుపరిపాలన కావాలని కోరుకుంటున్నారు' అని మోదీ పేర్కొన్నారు.

ఇదే సరైన సమాధానం

భారత్‌లో ఉగ్రవాదాన్ని వ్యాప్తిచేసే వారికి సరైన సమాధానం ఆపరేషన్ సిందూర్ అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరాడేందుకు దేశం మొత్తం ఏకమైందన్నారు. సిక్కిం రాష్ట్ర హోదా పొంది 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా గ్యాంగ్‌టక్‌లోని పల్జోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి వర్చువల్ విధానంలో ఆయన ప్రసంగించారు. ప్రతికూల వాతావరణం వల్ల గ్యాంగ్‌టక్‌కు రాలేకపోయినట్లు

## ఆపరేషన్ సిందూర్‌తో రాజకీయ లబ్ధికి యత్నం



**పశ్చిమబెంగాల్‌లో దయలేని ప్రభుత్వం కొనసాగుతోందంటూ ప్రధాని మోదీ విమర్శించడంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు.**

ఈ కబురు, కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో దయలేని ప్రభుత్వం కొనసాగుతోందంటూ ప్రధాని మోదీ విమర్శించడంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. 'పహల్గాం ఘటనపై యావత్ దేశం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాం. మేమంతా ఒక్కటే, ఉగ్రవాదాన్ని సహించేది లేదు అనే సందేశాన్ని తెలియజేయడానికి అఖిలపక్ష ప్రతినిధులు విదేశాల్లో పర్యటిస్తున్న సందర్భంలో ప్రధాని మోదీ ఈ విధంగా మాట్లాడడం బాధాకరం' అని మమత విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌ను రాజకీయ లబ్ధికి వినియోగించుకోవడానికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అలిపుర్‌ద్దార్‌లో గురువారం భాజపా నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ... తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో హింస జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. 'ఆపరేషన్ బెంగాల్'ను చేపట్టి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపివేస్తామన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి సుకాంతా మజుందార్ వ్యాఖ్యలనూ మమత ఖండించారు. రాష్ట్ర ప్రజలు ప్రభుత్వ మార్పును కోరుకుంటున్నారన్న ప్రధాని మాటలనూ తిప్పికొట్టారు. 'మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రంలో వెంటనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా?' అంటూ సవాల్ విసిరారు.

## 75 శాతం హాజరు లేకుంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ కట్!



**డిగ్రీలో కనీసం 75 శాతం హాజరు లేకుంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేందుకు అర్హత ఉండదని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో నిర్ణయించారు.**

ఈ కబురు, హైదరాబాద్: డిగ్రీలో కనీసం 75 శాతం హాజరు లేకుంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేందుకు అర్హత ఉండదని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఏడు సంప్రదాయ వర్సిటీల వీసీల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో..డిగ్రీలో కనీసం 75 శాతం హాజరు లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత లేదని గతంలోనే ప్రభుత్వ ఆదేశాలున్నాయని, కానీ అది అమలు కావడం లేదని వీసీలు ప్రస్తావించారు. ఈసారి హాజరును ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ముడిపెట్టి తప్పనిసరిగా ఈ ఆదేశాలను అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో కొంత వరకు విద్యానాణ్యత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు మూడేళ్ల డిగ్రీకి 150 క్రెడిట్లు ఉండగా వాటిని 142కు కుదించాలని నిర్ణయించారు.

# ఆధార్ లాక్.. డేటా సేఫ్: ఇదిగో టిప్స్




డిజిటల్ ప్రపంచంలో.. సైబర్ మోసగాళ్లు ఎప్పుడు మన డేటా దొంగలిస్తున్నారో తెలుసుకోవడం కష్టమైపోతోంది. ఇలాంటి సమయంలో ఆధార్ కార్డును సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది వేలిముద్రలు, ఐరిస్ స్కాన్‌లు, ఫేస్ స్కాన్ వంటి సున్నితమైన సమాచారంతో అనుసంధానించబడి ఉండటంతో.. చిన్న లోపం కూడా పెద్ద దుర్వినియోగానికి దారితీస్తుంది. ఆధార్ కార్డు భద్రత కోసం బయోమెట్రిక్ లాక్ చాలా ముఖ్యం. దీని గురించి మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఆధార్ బయోమెట్రిక్‌ను ఆన్‌లైన్‌లో లాక్ చేయడం ఎలా?**

మీ ఆధార్ బయోమెట్రిక్స్‌ను లాక్ చేయాలనుకుంటే.. మీకు ముందుగా వర్చువల్ ఐడీ అవసరం. మీరు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి ఆధార్ సర్వీసెస్ అనే విభాగంలో 'వర్చువల్ ఐడి జనరేటర్' ట్యాబ్‌పై క్లిక్ చేయడం ద్వారా మీ ఆధార్ వర్చువల్ ఐడిని జనరేట్ చేసుకోవచ్చు.

వర్చువల్ ఐడీని క్రియేట్ చేసుకున్న తరువాత.. ఆధార్ బయోమెట్రిక్స్‌ను ఆన్‌లైన్‌లో లాక్ చేయడం కోసం కింద పేర్కొన్న స్టెప్స్ ఫాలో అవ్వండి..






- యూఐడీఏఐ మైఆధార్ పోర్టల్‌కి వెళ్లండి.
- ఆధార్ సర్వీస్ విభాగంలో కనిపించే 'లాక్/అన్‌లాక్ ఆధార్' ఆప్షన్ క్లిక్ చేయండి.
- అక్కడ కనిపించే సూచనలను జాగ్రత్తగా చదివి నెక్స్ట్ మీద క్లిక్ చేయాలి.
- సూచనల తరువాత మీరు నెక్స్ట్ మీద క్లిక్ చేయగానే.. ఓ కొత్త పేజీ ఓపెన్ అవుతుంది.
- అక్కడ మీ వర్చువల్ ఐడీ నెంబర్, పూర్తి పేరు, పిన్ కోడ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసిన తరువాత సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- క్లిక్ చేసిన తరువాత రిజిస్టర్ మొబైల్ నెంబరుకు వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయాలి. ఇలా చేసిన తరువాత మీ ఆధార్ బయోమెట్రిక్ విజవంతంగా లాక్ అవుతుంది. అన్‌లాక్ చేయడానికి కూడా ఇదే దశలను 'అన్‌లాక్ ఆధార్' ఆప్షన్ మీద క్లిక్ చేసి పూర్తిచేయాలి.




**బయోమెట్రిక్ లాకింగ్ ఉద్దేశ్యం**

ఆధార్ లాక్‌ని యాక్టివేట్ చేస్తే.. మీ అనుమతి లేకుండా ఎవరూ మీ బయోమెట్రిక్ డేటాను ఉపయోగించలేరు. గుర్తింపు ధృవీకరణ, ఆర్థిక లావాదేవీలు లేదా సిమ్ కార్డ్ జారీ కోసం అయినా, మీ ఆమోదం తప్పనిసరి అవుతుంది.

ఆధార్‌ను పాన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు, ఓటరు ఐడీలు (కొన్ని రాష్ట్రాల్లో), రేషన్ కార్డులు, మొబైల్ నెంబర్‌ల వంటి కీలక డాక్యుమెంట్లకు లింక్ చేస్తున్నారు. ఈ అనుసంధానం.. గుర్తింపు ధృవీకరణను క్రమబద్ధీకరించడానికి, మోసాన్ని తగ్గించడానికి, అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు లేదా సబ్సిడీలను సమర్థవంతంగా అందించడంలో సహాయపడుతుంది. కాబట్టి అలాంటి ఆధార్ డేటాను కొందరు సైబర్ నేరగాళ్లు.. మోసం చేయడానికి ఉపయోగిస్తున్నారు. కాబట్టి ఆధార్ లాక్ చాలా అవసరం.

ఆధార్ లాక్ చేస్తే.. మీ అనుమతి లేకుండా వేలిముద్రలు & ఐరిస్ స్కాన్ వంటి వాటిని ధ్రువీకరించలేరు. మీరు అన్‌లాక్ చేయనంత వరకు మీ ప్రమేయం లేకుండా ఆధార్ వివరాలు భద్రంగా ఉంటాయి.

# ప్రొద్దుటూరులో తగ్గిన బంగారం ధర.. మీ నగరంలో ఎంతంటే..?



**తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..**

పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..

బంగారం గురించి..

బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ , బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది.

నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది.

బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది.

కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది. కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్‌టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.



# గూగుల్ వెబ్‌సైట్‌లో ఇక పిక్సెల్ ఫోన్లు, వాచ్‌ల విక్రయం



గూగుల్ తన అధికారిక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. దీని సాయంతో తన ఉత్పత్తులను నేరుగా విక్రయించనుంది.

గూగుల్ కంపెనీ తమ ఉత్పత్తులను భారత్‌లో నేరుగా విక్రయించేందుకు సిద్ధమైంది. అందులోభాగంగానే తన అధికారిక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఇప్పటివరకు తన ఉత్పత్తుల విక్రయాల కోసం ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడిన కంపెనీ.. ఇకపై స్టోర్‌ల నుంచి నేరుగా డెలివరీ అందించనుంది. దేశంలో తన ఉనికిని బలోపేతం చేసే ప్రక్రియలో భాగంగా ఈ చర్యలు చేపట్టింది. ఇకామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్, టాటా గ్రూప్‌నకు చెందిన క్రోమా, రిలయన్స్ డిజిటల్ ద్వారా గూగుల్ ఇప్పటివరకు విక్రయాలను చేపట్టింది. తాజాగా ఆన్‌లైన్ స్టోర్‌ను ప్రారంభించింది. ఇకపై నేరుగా ఇక్కడినుంచే గ్యాడ్జెట్లను కస్టమర్లకు అందించనుంది. ఇప్పటికే గూగుల్ వెబ్‌సైట్ యూజర్లకు అందుబాటులోకి వచ్చింది. అందులోకి వెళ్లి పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లు, వాచ్‌లు, బడ్స్ నేరుగా గూగుల్ నుంచి కొనుగోలు చేయొచ్చు. భారత్‌లో నేరుగా విక్రయాలు ప్రారంభించడంపై గూగుల్ ఇండియా డివైజెస్ అండ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ మితుల్ షా ఆనందం వ్యక్తం చేశారు. పిక్సెల్ మొబైల్స్‌కు భారత్ కీలక మార్కెట్‌గా ఉందన్న ఆయన.. ఏఐ ఆధారిత పరికరాలతో పోర్ట్‌ఫోలియోను విస్తరించనున్నట్లు తెలిపారు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడంపై సంస్థ దృష్టిసారించిందన్నారు. త్వరలో ఆఫ్‌లైన్ స్టోర్లనూ తెరవనుంది. అయితే, ఎప్పుడు తెరిచేదీ మాత్రం మితుల్ షా వెల్లడించలేదు. ప్రీమియం స్మార్ట్‌ఫోన్ విభాగంలో యాపిల్, గూగుల్, శాంసంగ్ పోటీపడుతున్న సంగతి తెలిసిందే. శాంసంగ్, యాపిల్ భారత్‌లో తయారీ, సొంతంగా రిటైల్ స్టోర్లను ఏర్పాటుచేసుకున్నాయి. తాజాగా గూగుల్ కూడా అదే జాబితాలో చేరింది.




# ఆర్‌బీఐ వార్షిక నివేదికలో కీలక విషయాలు: భారత్ జీడీపీ వృద్ధి ఇలా..




భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి.. ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇక మన ముందు ఉన్న లక్ష్యం జర్మనీని అధిగమించడమే. ఈ తరుణంలో 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉంటుందనే విషయాన్ని '20242025 వార్షిక నివేదిక'లో వెల్లడించింది. 202526 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. అంతే కాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థ.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని.. తద్వారా స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుందని నివేదికలో వెల్లడించింది. మార్కెట్ అస్థిరతలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య విచ్ఛిన్నం, సరఫరా గొలుసుల అంతరాయాలు, వాతావరణ ప్రేరిత అనిశ్చితులు మొదలైనవన్నీ ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. అయితే ఆర్థిక ఏకీకరణ మార్గంలో ప్రభుత్వం నిరంతరం మూలధనంపై దృష్టి పెట్టడం, వినియోగదారులు & వ్యాపార ఆశావాదాన్ని బలోపేతం చేయడం, బలమైన స్థూల ఆర్థిక ప్రాథమిక అంశాలన్నీ సజావుగా ముందుకు సాగితే.. 202526లో భారత ఆర్థిక వ్యవస్థ దృక్పథం ఆశాజనకంగానే ఉందని స్పష్టం చేసింది. 202526లో వ్యవసాయ రంగానికి అవకాశాలు అనుకూలంగా కనిపిస్తున్నాయి. దీనికి కారణం నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ఎక్కువగా ఉండటం మాత్రమే కాకుండా.. ఉత్పాదకతను పెంచే ప్రభుత్వ విధానాలు కూడా అని ఆర్‌బీఐ పేర్కొంది. 202526 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి వివిధ కొత్త చొరవలను ప్రకటించారని కూడా వెల్లడించింది.ఇదీ చదవండి: ఇక భారత్ టార్గెట్ జర్మనీ: 2027 నాటికి.. టారిఫ్ విధానాలలో మార్పులు ఆర్థిక మార్కెట్లలో అప్పుడప్పుడు అస్థిరతలకు దారితీయవచ్చు. అయితే ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్ మిషన్.. మేక్ ఇన్ ఇండియా వంటివి తయారీ రంగాన్ని మరింత బలపరుస్తాయి. తద్వారా.. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. భారత్ ఇప్పటికే అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఇందులో యూఎస్ఏ మాత్రమే కాకుండా.. ఒమన్, పెరూ, ఈయూ మొదలైన దేశాలు ఉన్నాయి. ఈ వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి. 202425లో దేశంలో అనేక ఆర్థిక ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ.. ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపులు కూడా దేశంలో అధికంగా ఉన్నాయి. మొత్తం మీద భారత్ ఆర్థిక వ్యవస్థలో పురోగతి ఉంటుందని ఆర్‌బీఐ వెల్లడించింది.

# లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు



గురువారం ఉదయం లాభాలబాట పట్టిన దేశీయ స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి లాభాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 320.70 పాయింట్లు లేదా 0.39 శాతం లాభంతో.. 81,633.02 వద్ద, నిఫ్టీ 128.35 పాయింట్లు లేదా 0.52 శాతం లాభంతో 24,880.80 వద్ద నిలిచింది.

మినరల్స్ అండ్ మెటల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎంటీసీ), వీటో స్విచ్‌గేర్స్ అండ్ కేబుల్స్, ఎన్‌టీఎల్ గ్లోబల్, నేచురల్ క్యాప్సూల్స్, ఐఎఫ్‌బీ ఆగ్రో ఇండస్ట్రీస్ మొదలైన కంపెనీ టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. డెంటా వాటర్ అండ్ ఇన్‌ఫ్రా సొల్యూషన్స్, సందూర్ మాంగనీస్ అండ్ ఐరన్ ఓరస్, ఆల్పా లాబొరేటరీస్, లాసా సూపర్‌జెనరిక్స్, డీసీ ఇన్ఫోటెక్ అండ్ కమ్యూనికేషన్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.

# దీపికాకు సపోర్ట్ చేస్తున్న తమన్నా.. అసలు విషయమిదే!

**దీపికా పదుకొణెకు సంబంధించిన పోస్ట్‌ను లైక్ చేయడంపై తమన్నా వివరణ ఇచ్చారు.**

కొన్ని రోజులుగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆమెకు సంబంధించిన ఓ పోస్ట్‌కు ఇన్‌స్టాలో తమన్నా లైక్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీపికాకు ఆమె సపోర్ట్ చేస్తున్నారంటూ కథనాలు వెలువడ్డాయి. దీనిపై మిల్కీబ్యూటీ స్పందించారు. తన ఇన్‌స్టా స్టోరీలో వివరణ ఇచ్చారు. "తనకు తానుగా పోస్ట్‌లను ఇన్‌స్టాగ్రామ్ ఎలా లైక్ చేస్తుందో చెబితే బాగుంటుంది. ఎందుకంటే ఈ విషయం తెలియని కొందరు దీన్ని పెద్ద వార్తలాగా ప్రచారం చేశారు. నేను పూర్తి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి" అని క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆ పోస్ట్‌ను తమన్నా కావాలని లైక్ చేయలేదని స్పష్టమవుతోంది. దీపికాకు చెందిన పాత వీడియోని తాజాగా ఓ అభిమాని షేర్ చేశారు. అందులో ఆమె ఓవర్ టైమ్ పనిచేయడం, ప్రపంచంలో ఉన్న లింగ అసమానతలతో పాటు మరికొన్ని విషయాల గురించి మాట్లాడారు. ఈ పోస్ట్‌కు తమన్నా లైక్ కొట్టినట్లు ఆ అభిమాని ఓ స్క్రీన్ షాట్‌ను షేర్ చేశారు. దీంతో ఆమెకు తమన్నా సపోర్ట్ చేస్తున్నారంటూ కథనాలు వచ్చాయి. తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఒక స్టార్ డైరెక్టర్ చేసిన కామెంట్స్ దీపికాను ఉద్దేశించే అంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో తమన్నా ఆమెకు సంబంధించిన పోస్ట్‌ను లైక్ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.



# గద్దర్ అవార్డ్స్': తెలంగాణ ప్రభుత్వానికి అల్లు అర్జున్ కృతజ్ఞతలు



**ఉత్తమ నటుడిగా గద్దర్ అవార్డుకు ఎంపికచేసిన తెలంగాణ ప్రభుత్వానికి అల్లు అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు.**

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వానికి స్టార్ హీరో అల్లు అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో ఆయన ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. 'పుష్ప2'లో నటనకు గానూ బన్నిని ఈ అవార్డు వరించింది. ఈ క్రమంలో అల్లు అర్జున్ ఎక్స్ వేదికగా స్పందించారు.

''తొలిసారి ప్రకటించిన 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024'లో ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికవడం నాకు దక్కిన నిజమైన గౌరవం. ఇందుకు తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ ప్రశంసలన్నీ దర్శకుడు సుకుమార్, చిత్ర నిర్మాతలు, మొత్తం పుష్ప టీమ్‌కు దక్కుతాయి. ఈ అవార్డును నా అభిమానులకు అంకితం చేస్తున్నా. మీరు అందిస్తున్న సహకారం ప్రతిసారి నాలో స్ఫూర్తినింపుతుంది'' ఎక్స్‌లో అల్లు అర్జున్

మరో హీరో ఎన్టీఆర్ కూడా ఈ అవార్డులపై స్పందించారు. 'గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024' విజేతలకు అభినందనలు తెలిపారు. చిత్ర పరిశ్రమను ప్రోత్సహించేలా అవార్డులను అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు. 'దేవర'లో నృత్యాలు సమకూర్చిన గణేశ్ ఆచార్య ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా ఎంపికవడంపైనా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.




# కాజోల్ హారర్ థ్రిల్లర్.. భయపెడుతోన్న ట్రైలర్!

బాలీవుడ్ భామ కాజోల్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న తాజా చిత్రం మా. ఈ సినిమాకు విశాల్ రేవంతి పూరియా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని జియో స్టూడియోస్, దేవగన్ ఫిల్మ్స్ ప్రొడక్షన్ బ్యానర్లపై అజయ్ దేవగన్, జ్యోతి శాంతా సుబ్బరాయన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ట్రైలర్ చూస్తే ఈ మూవీ హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ట్రైలర్‌లో దెయ్యం సీన్స్ ఆడియన్స్‌కు వెన్నులో వణుకు పుట్టేలా ఉన్నాయి. ట్రైలర్ ఆద్యంతం ఆడియన్స్‌లో అత్యంత ఉత్కంఠ పెంచేలా ఉంది. దెయ్యం బారిన పడిన తన కుమార్తెను కాపాడుకునేందుకు ఓ తల్లి చేసిన యుద్ధమే ఈ కథ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ మూవీలో తనూజ దేవ్‌గణ్, రోనిత్‌రాయ్, సుభద్ర సేన్‌గుప్త, ఇంద్రనీల్, జితిన్ జ్యోతి గులాటీ పాత్రలు పోషించారు. ఈ చిత్రం జూన్ 27న థియేటర్లలో విడుదల కానుంది.

# ఇలియానాకు రెండోసారి ప్రెగ్నెన్సీ..

## బేబీ బంప్ ఫోటోలు షేర్ చేసిన హీరోయిన్!

హీరోయిన్ ఇలియానా గతేడాది అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పింది. సెప్టెంబర్ 2024లో తాను రెండోసారి గర్భం ధరించినట్లు తెలిపింది. 2023లో మైఖేల్ డోలన్‌ను పెళ్లాడింది. అయితే కొన్నాళ్ల పాటు ఈ విషయాన్ని రహస్యంగా ఉంచిన ముద్దుగుమ్మ.. 2023లో కుమారుడు పుట్టిన తర్వాత మైఖేల్ పూర్తి ఫొటోను షేర్ చేసింది. తాజాగా తన బేబీబంప్‌నకు సంబంధించిన ఫోటోలను ఇలియానా మరోసారి సోషల్ మీడియాలో పంచుకుంది. 'బంప్ బడ్డీస్' అంటూ తన స్నేహితురాలితో ఉన్న ఫోటోను ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. కాగా.. ఇలియానా తెలుగులో టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. తన తొలి చిత్రం దేవదాసుతో అందరికీ తెగ నచ్చేసింది. పోకిరి, రాఖీ, మున్నా, ఆట, జల్సా, కిక్.. ఇలా వరుసగా తెలుగు చిత్రాల్లో నటించింది. తెలుగు, తమిళ ఇండస్ట్రీలో స్టార్‌గా రాణిస్తున్న సమయంలో బాలీవుడ్‌లో బర్ఫీ మూవీ ఛాన్స్ వచ్చింది. అది మంచి కథ కావడంతో అందులో నటించింది. ఆ వెంటనే హిందీలోనే వరుస చిత్రాలు చేసింది. ఇలియానా చివరిసారిగా రొమాంటిక్ కామెడీ చిత్రం 'దో ఔర్ దో ప్యార్'లో నటించింది. ఈ చిత్రంలో విద్యాబాలన్, ప్రతీక్ గాంధీ, సెంథిల్ రామమూర్తి కీలక పాత్రల్లో నటించారు.







# ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి 'థగ్ లైఫ్': కమల్‌హాసన్

**మణిరత్నం దర్శకత్వంలో కమల్‌హాసన్, శింబు, త్రిష, అభిరామి కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'థగ్‌లైఫ్'. ఈ మూవీ ప్రీరిలీజ్ వేడుక విశాఖలో జరిగింది.**

విశాఖపట్నం: తాను తెలుగులో 15 సినిమాలు చేస్తే అందులో 13 విజయవంతమైన చిత్రాలుగా నిలిచాయని, మరోసారి ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి 'థగ్ లైఫ్'తో వస్తున్నానని అగ్ర కథానాయకుడు కమల్‌హాసన్ అన్నారు. మణిరత్నం దర్శకత్వంలో ఆయన కీలక పాత్రలో నటించిన చిత్రమిది. శింబు, త్రిష, అభిరామి, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగులో శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా సుధాకర్ రెడ్డి విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా వైజాగ్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమల్‌హాసన్ సహా ఇతర నటీనటులు మాట్లాడారు."వైజాగ్ ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. 21 ఏళ్ల వయసులో ఇక్కడికి వచ్చాను. అప్పటికి నా మొహం కూడా ఎవరికి తెలీదు. షూటింగ్ చాలా సాఫీగా జరిగింది. సినిమా రిలీజ్ అయిన తర్వాత ఎక్కడ కూడా నడవలేని ఫ్యాన్ బేస్ ని 'మరో చరిత్ర' ఇచ్చింది. ఇక్కడే 'సాగర సంగమం', 'ఏక్ తుజే కేలియే', 'శుభసంకల్పం' సినిమాలు చేశాను. ఇది నాకు సొంత ఇల్లు లాంటిది. మంచి సినిమాలు మీకు అందించడం నా బాధ్యత. ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి 'థగ్ లైఫ్' అందిస్తున్నాను. శింబు, అభిరామి, నాజర్, త్రిష తదితరులు బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. జూన్ 5న అందరం థియేటర్స్‌లో కలుద్దాం" అని కమల్‌హాసన్ అన్నారు. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా మంచి సినిమాలు సపోర్ట్ చేస్తారని, 'థగ్‌లైఫ్' తప్పకుండా అందరికి నచ్చుతుందని శింబు అన్నారు. పవన్‌కల్యాణ్ 'ఓజీ'లో ఒక పాట పాడానని తెలిపారు. "వర్షం' సినిమా రిలీజ్ అయి 22 ఏళ్లు అవుతుంది. ఇప్పటికీ ఇంత అభిమానం చూపిస్తున్న మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. వైజాగ్ నాకు చాలా ఇష్టం. ఈ సినిమాలో ఇంద్రాణి అనే క్యారెక్టర్ చేశాను. తప్పకుండా ఆడియన్స్‌కి గుర్తుండిపోయే పాత్ర ఇది. ఇప్పటివరకు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు" అని త్రిష చెప్పారు. 'థగ్ లైఫ్' ఇండియన్ సినిమా హిస్టరీలో ఒక ముఖ్యమైన ఫిల్మ్ అవుతుందని విలక్షణ నటుడు నాజర్ అన్నారు. ఈ సినిమా తనకు ఒక డ్రీమ్ ప్రాజెక్ట్ అని నటి అభిరామి తెలిపారు.



# సీఎం రేవంత్‌రెడ్డికి చిరంజీవి స్పెషల్ థ్యాంక్స్



**గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రకటనపై అగ్ర కథానాయకుడు చిరంజీవి సంతోషం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.**

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2024పై అగ్ర కథానాయకుడు చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు దక్కించుకున్న ప్రతి ఒక్కరికీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. అవార్డుల సంప్రదాయాన్ని పునరుద్ధరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

''గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్‌కు ఎంపికైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు నిజంగా ఎంతో విలువైనది. సృజనాత్మక రంగంలో ఉన్న ప్రతి నటుడు, టెక్నీషియన్‌కు ఎంతో ప్రేరణనిస్తుంది. అద్భుతమైన సంప్రదాయాన్ని తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించటం, ఎంతో గొప్ప ప్రోత్సాహాన్నిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధితశాఖ మంత్రులు, అధికారులకు, అవార్డుల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా'' చిరంజీవి

గద్దర్ అవార్డుల ప్రకటనపై అగ్ర కథానాయకులు అల్లు అర్జున్, ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల, చిత్ర బృందం సైతం సంతోషం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు వచ్చింది.

# పంజాబ్‌ను పడగొట్టి.. ఫైనల్‌కు బెంగళూరు



**ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది.**

చండీగఢ్: ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. తొలుత ఆర్సీబీ బౌలర్లు విజృంభించడంతో పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకే ఆలౌటైంది. ఈ స్వల్ప లక్ష్యాన్ని బెంగళూరు 10 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (56*; 27 బంతుల్లో 6ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ శతకంతో చెలరేగాడు. విరాట్ కోహ్లీ (12), మయాంక్ అగర్వాల్ (19), రజత్ పటిదార్ (15*) పరుగులు చేశారు.

స్వల్ప లక్ష్యఛేదనలో బెంగళూరుకు శుభారంభం లభించింది. కోహ్లీ, ఫిల్ సాల్ట్ నిలకడగా ఆడటంతో 3 ఓవర్లకు వికెట్ కోల్పోకుండా 30 పరుగులు చేసింది. తర్వాత కోహ్లీని జేమీసన్ వెనక్కి పంపగా.. సాల్ట్ దూకుడు కొనసాగించాడు. జేమీసన్ వేసిన ఆరో ఓవర్‌లో వరుసగా 4, 4, 6 బాదేశాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన మయాంక్ అగర్వాల్.. ముషీర్ ఖాన్ బౌలింగ్‌లో వరుసగా 6,4 కొట్టి తర్వాత బంతికే స్లిప్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చిక్కాడు. అప్పటికే బెంగళూరు లక్ష్యానికి చేరువగా కాగా.. పటిదార్, ఫిల్ సాల్ట్ లాంఛనాన్ని పూర్తి చేశారు. బెంగళూరు ఫైనల్‌కు చేరడం ఇది నాలుగోసారి. 2009, 2011, 2016 సీజన్లలో ఫైనల్‌కు చేరినా టైటిల్ మాత్రం గెలవలేకపోయింది.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్.. బెంగళూరు బౌలర్ల ధాటికి ఆరంభం నుంచే వరుసగా వికెట్లు కోల్పోయి ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. మార్కస్ స్టాయినిస్ (26) టాప్ స్కోరర్. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (18), ఒమర్జాయ్ (18) పరుగులు చేశారు. ప్రియాంశ్ ఆర్య (7), జోష్ ఇంగ్లిస్ (4), శ్రేయస్ అయ్యర్ (2), నేహల్ వధేరా (8), శశాంక్ సింగ్ (3) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన ముషీర్ ఖాన్ డకౌటయ్యాడు. ఆర్సీబీ బౌలర్లలో సుయాశ్ శర్మ 3, హేజిల్‌వుడ్ 3, యశ్ దయాళ్ 2, భువనేశ్వర్ కుమార్, రొమారియో షెఫర్డ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## అప్పుడు ధోనీపై ఎందుకు నిషేధం విధించలేదు? వీరేంద్ర సెహ్వాగ్




**మైదానంలో ఎప్పుడూ ప్రశాంతంగా కనిపించే ధోనీ 2019 సీజన్‌లో ఓ మ్యాచ్ సందర్భంగా కోపోద్రిక్తుడయ్యాడు. దీంతో అతడికి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించారు.**

**ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ప్లేయర్ దిగ్వేశ్ రాఠీ నోట్‌బుక్ సంబరాలతో వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. హద్దులు దాటి సంబరాలు చేసుకున్నందుకుగాను రెండుసార్లు జరిమానాకు గురైన దిగ్వేశ్.. మూడోసారి కూడా ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత విధించడంతో పాటు ఒక మ్యాచ్ నిషేధం విధించారు. భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ తాజాగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. ధోనీ, కోహ్లీలాంటి సీనియర్ల ఆటగాళ్లు హద్దులు దాటితే మాత్రం బీసీసీఐ నిషేధం విధించలేదని వ్యాఖ్యానించారు. ఐపీఎల్‌లో తొలి సీజన్ ఆడుతున్న దిగ్వేశ్ విషయంలో బీసీసీఐ ఇంత కఠినమైన నిర్ణయం తీసుకోకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు.**

**'దిగ్వేశ్‌పై నిషేధం కాస్త కఠినంగానే ఉందని అనుకున్నాను. ఈ కుర్రాడికి ఐపీఎల్‌లో ఇదే మొదటి సీజన్. ఎంఎస్ ధోనీ మైదానంలోకి దూసుకెళ్లాడు. అప్పుడు అతనిపై నిషేధం విధించలేదు. విరాట్ కోహ్లీ ఎన్నోసార్లు అంపైర్లతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. అతనిపై కూడా బ్యాన్ విధించలేదు. కాబట్టి.. దిగ్వేశ్ విషయంలో కూడా ఇలానే వ్యవహరించాల్సింది. ఎందుకంటే అతను యువ ఆటగాడు, ఇప్పుడిప్పుడే గుర్తింపు దక్కించుకుంటున్నాడు. తర్వాత అతను దూకుడు తగ్గించొచ్చు' అని సెహ్వాగ్ వివరించాడు.**

**మైదానంలో ఎప్పుడూ ప్రశాంతంగా కనిపించే ధోనీ 2019 సీజన్‌లో ఓ మ్యాచ్ సందర్భంగా కోపోద్రిక్తుడయ్యాడు. చెన్నై, రాజస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్‌లో నో బాల్ (హైట్) విషయంలో ధోనీ కోపంగా డగౌట్ నుంచి మైదానంలోకి దూసుకొచ్చి అంపైర్లతో వాగ్వాదానికి దిగాడు. అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ధోనీ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో అతనికి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించారు.**



# టెస్ట్ క్రికెట్‌కు ఎందుకు రిటైర్మెంట్...

## కోహ్లీని అడిగిన హర్భజన్ కూతురు



**విరాట్‌కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం ఇలా ఎందుకు చేశావంటూ.. కోహ్లీకి హర్భజన్ సింగ్ ఎనిమిదేళ్ల కూతురు మెసేజ్ చేసింది.**

టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం విరాట్ కోహ్లీని, తన ఎనిమిదేళ్ల కూతురు హినాయ ప్రశ్నించిన సంఘటన గురించి టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ వెల్లడించాడు. అందరు అభిమానుల్లాగే హినాయ కూడా విరాట్ కోహ్లీ నిర్ణయంతో ఆవేదనకు గురైంది. అందుకే నేరుగా తను విరాట్‌నే సెల్‌ఫోన్‌లో మెసేజ్ ద్వారా ప్రశ్నించిందని, కాసేపటికి అతడి నుంచి రిప్లై వచ్చిందని హర్భజన్ వివరించాడు. తానూ ఇదే విషయాన్ని కోహ్లీని అడిగినట్లు తెలిపాడు. ''నేను కూడా కోహ్లీని ఎందుకు రిటైర్మెంట్ ప్రకటించావు అని అడిగా. మా కూతురూ దీని గురించే నన్ను ప్రశ్నించింది. తను కోహ్లీకి.. 'దిస్ ఈజ్ హినాయ. విరాట్, వై డిడ్ యు రిటైర్?' అని మెస్సేజ్ చేసింది. దానికి కోహ్లీ 'బేటా, ఇట్స్ టైం..' అని రిప్లై ఇచ్చాడు. కోహ్లీకి ఏది ఉత్తమమో తెలుసు' అని హర్భజన్ సింగ్ మీడియాకు వివరించాడు.

అలాగే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ తర్వాత భారత టెస్టు జట్టు సారథ్య బాధ్యతలు చేపట్టిన శుభ్‌మన్ గిల్ గురించి కూడా హర్భజన్ మాట్లాడాడు. 'నిజంగా ఇది ఒక మంచి ఎంపిక. శుభ్‌మన్ గిల్‌లాంటి యువక్రికెటర్‌ను కెప్టెన్‌గా నియమించడం సరైన నిర్ణయం. కానీ ఇంగ్లండ్ పర్యటన కఠిన సవాళ్లతో కూడుకున్నది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేని భారత యువజట్టుకు ఈ సిరీస్ అంత తేలికకాదు. అలాగే కొందరికి నా సలహా ఏంటంటే.. ఇంకా టూర్ ప్రారంభం కాకుండానే అప్పుడే ఓ అంచనాకు రావొద్దు. ఒకవేళ మ్యాచుల్లో ఓడిపోయినా ఫర్వాలేదు. ఎందుకంటే వారు నేర్చుకుంటారు. ఈ టూర్‌కు వెళుతున్న శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ బృందం చక్కగా ఆడుతుందన్న నమ్మకం ఉంది' అని హర్భజన్ సింగ్ ధీమా వ్యక్తం చేశాడు.



## శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో 'పంజా'బ్ కింగ్స్!



**మరికొన్ని గంటల్లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేఆఫ్స్‌లో భాగంగా క్వాలిఫయర్-1లో తలపడనున్నాయి. ఈ పోరులో విజయం సాధించి శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు దూసుకెళ్లాలని అభిమానులు కోరుకుంటున్నారు.**

శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో దూసుకుపోతోంది. 2014 తర్వాత ఆ జట్టు ప్లేఆఫ్స్‌నకు చేరడం ఇదే తొలిసారి. శ్రేయస్ ఇప్పటివరకు మూడు జట్లను ప్లేఆఫ్స్‌నకు చేర్చాడు. ఐపీఎల్ చరిత్రలో ఈ ఫీట్ సాధించిన మరో కెప్టెన్ లేడు. దిగ్గజ క్రికెటర్లైన ఎం.ఎస్.ధోని, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి కూడా సాధ్యం కాని రికార్డును శ్రేయస్ అయ్యర్ తన ఖాతాలో వేసుకున్నాడు. 2024 సీజన్‌కుగాను అతడు కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను ఐపీఎల్ విజేతగా నిలిపాడు. కానీ 2025 వేలంలో కోల్‌కతా అతన్ని రిటైన్ చేసుకోలేదు. ఈ నిర్ణయం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఈ అవకాశాన్ని పంజాబ్ కింగ్స్ అద్భుతంగా ఉపయోగించుకుంది. ఏకంగా రూ.26.75 కోట్లు వెచ్చించి అతన్ని సొంతం చేసుకుంది. ఐపీఎల్ 2025లో అత్యధిక ధర పలికిన రిషభ్ పంత్ (రూ.27 కోట్లు) తర్వాత ఎక్కువ మొత్తం దక్కించుకుంది శ్రేయస్ అయ్యరే కావడం విశేషం.

ప్రతి పైసాకూ న్యాయం చేస్తూ..

శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్‌లో ప్రతి పైసాకూ న్యాయం చేస్తూ పంజాబ్ కింగ్స్‌ను ప్లేఆఫ్స్‌కు చేర్చాడు. తాను ఆడిన మొదటి మ్యాచ్‌లోనే 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచి.. తన సత్తా ఏంటో చాటాడు. ఇప్పటి వరకు తాను ఆడిన 14 మ్యాచుల్లో 514 పరుగులు చేశాడు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 9 విజయాలు, 19 పాయింట్లతో పంజాబ్ కింగ్స్ టాప్‌లో ఉంది. శ్రేయస్ సారథ్యంలోని పంజాబ్ సేన గురువారం ఆర్సీబీతో జరగనున్న క్వాలిఫయర్ 1లో పంజా విసిరి, ఫైనల్‌లోకి దూసుకుపోవాలని ఉవ్విళ్లూరుతోంది.

'అతడు మెరుపులాంటి కెప్టెన్..'

పంజాబ్ కింగ్స్ కోచ్ రికీపాంటింగ్ కూడా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై పూర్తి నమ్మకంతో ఉన్నాడు. 'అతడి కెప్టెన్సీలో మెరుపు ఉంది. వేలంలో అతన్ని దక్కించుకోవడం కోసం మేం వెచ్చించిన మొత్తానికి అతడు న్యాయం చేస్తున్నాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ప్రస్తుత పంజాబ్ కింగ్స్ జట్టు శ్రేయస్ ఎంపికకు అనుగుణంగా ఏర్పడ్డది కాదు. అప్పటికే నిర్మితమైన టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. అయినా అతడు పరిస్థితులకు అనుగుణంగా తనను తాను మార్చుకున్నాడు. ప్రస్తుతం ఉన్న టీమ్‌కు సరిపోయేలా ప్రణాళికలు రచించుకొని సారథిగా ముందుకుసాగుతున్నాడు' అని పంజాబ్ కింగ్స్ కోచ్ రికీపాటింగ్.. శ్రేయస్ అయ్యర్‌ను కొనియాడాడు. ఒత్తిడిలోనూ అతడు అద్భుతంగా రాణిస్తాడు అని విశ్వాసం వ్యక్తంచేశాడు. అలాగే జట్టు సభ్యులూ శ్రేయస్ అయ్యర్ తమ టీమ్‌ను ఫైనల్‌కు చేరుస్తాడనే నమ్మకంతో ఉన్నారు. మరికొన్ని గంటల్లో ఆర్సీబీతో పంజాబ్ కింగ్స్ క్వాలిఫయర్ 1లో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో శ్రేయస్ సేన విజయం సాధించి, ఫైనల్‌కు దూసుకెళ్తుందని పంజాబ్ అభిమానులు ధీమా వ్యక్తంచేస్తున్నారు. అదే సమయంలో ఆర్సీబీని అంత తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## గుజరాత్, ముంబయి టైటిల్ గెలిచే ఛాన్సుందా? చరిత్ర ఏం చెబుతోంది?



**ఐపీఎల్ 2025 సీజన్ తుది దశకు వచ్చేసింది. పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు చేరుకున్నాయి.**

ఐపీఎల్ 2025 సీజన్ తుది దశకు వచ్చేసింది. నేటి (మే 29) నుంచే ప్లే ఆఫ్స్ మొదలుకానున్నాయి. నేడు ముల్లాన్‌పుర్ వేదికగా క్వాలిఫయర్1 జరగనుంది. పాయింట్ల పట్టికలో టాప్2లో నిలిచిన పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ కీలక పోరులో తలపడనున్నాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్తుంది. ఇక, రేపు (మే 30న) ముల్లాన్‌పుర్‌లో గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనున్నాయి. క్వాలిఫయర్1లో ఓడిన జట్టు, ఎలిమినేటర్ విజేత.. ఫైనల్‌లో చోటు కోసం క్వాలిఫయర్ 2లో పోటీ పడతాయి.

14 సీజన్లలో ఒక్కసారే..

ఐపీఎల్‌లో 2011లో ప్లే ఆఫ్స్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు 14 సీజన్లు జరిగాయి. అయితే, ఒక్కసారి మాత్రమే ఎలిమినేటర్ మ్యాచ్ ఆడిన జట్టు ఫైనల్ వరకు వెళ్లి టైటిల్ సాధించింది. మిగతా 13 సీజన్లలో టాప్ 2లో నిలిచిన జట్లే ఛాంపియన్‌గా నిలిచాయి. 2016లో డేవిడ్ వార్నర్ సారథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ సంచలనం సృష్టించింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో కోల్‌కతాను మట్టికరిపించిన హైదరాబాద్.. క్వాలిఫయర్2లో గుజరాత్ లయన్స్‌కూ షాక్ ఇచ్చి ఫైనల్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో బెంగళూరుపై 8 పరుగుల తేడాతో విజయం సాధించి కప్పు ఎగరేసుకుపోయింది.

ముంబయికి కలిసిరాని 3, 4

పాయింట్ల పట్టికలో మూడు, నాలుగు స్థానాల్లో నిలిచి ఫైనల్ వరకు వెళ్లి టైటిల్ సాధించడం అంత ఈజీ కాదు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో (ఎలిమినేటర్, క్వాలిఫయర్ 2, ఫైనల్) విజయం సాధిస్తేనే టైటిల్ దక్కుతుంది. అందువల్ల ముంబయి, గుజరాత్ ఛాంపియన్‌గా నిలవాలంటే సర్వశక్తులూ ధారపోయాల్సిందే. ముంబయి ఇండియన్స్ విషయానికొస్తే 10 సార్లు ప్లే ఆఫ్స్‌కు చేరి ఐదుసార్లు ఛాంపియన్ అయింది. ఒకసారి రన్నరప్‌గా నిలిచింది. కానీ, గత చరిత్రను చూస్తే మాత్రం మూడు, నాలుగు స్థానాలు ముంబయికి అస్సలు కలిసిరావడం లేదు. రెండుసార్లు (2011, 2012) ఇలా క్వాలిఫయర్2లోకి అడుగుపెట్టినా సరే.. ఫైనల్‌కు వెళ్లలేకపోయింది. ఇక మరో రెండుసార్లు (2014, 2023) ఎలిమినేటర్‌లోనే ఇంటిముఖం పట్టింది. ఇక, ఆడిన తొలి సీజన్ (2022)లోనే ఛాంపియన్‌గా నిలిచి చరిత్ర సృష్టించిన గుజరాత్ టైటాన్స్.. తర్వాత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచింది. గతేడాది మాత్రం ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది.

కొత్త ఛాంపియన్‌ను చూస్తామా?

ముంబయి, గుజరాత్ జట్లలో ఏదో ఒక టీమ్ క్వాలిఫయర్2 ఆడుతుంది. క్వాలిఫయర్ 1లో ఓడిన జట్టు.. ముంబయి/గుజరాత్‌పై గెలిస్తే ఈసారి కొత్త ఛాంపియన్‌ను చూస్తాం. ఎందుకంటే పంజాబ్ కింగ్స్, ఆర్సీబీ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. బెంగళూరు మూడు సార్లు (2009, 2011, 2016) ఫైనల్‌కు చేరినా టైటిల్‌ను ముద్దాడలేకపోయింది. పంజాబ్ ఈ సీజన్ కంటే ముందు ఒక్కసారే (2014) ఫైనల్‌కు చేరింది. అప్పుడు కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతిలో ఓడిపోయి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. మళ్లీ ఇన్నాళ్లకు టైటిల్ పోరుకు అర్హత సాధించింది.